APTEL/26A5612

తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | మంగళవారం 25 ఆగస్టు 2026 | సంపుటి : 1 | సంచిక : 57 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

జంతర్ మంతర్ ప్రొటెస్ట్

- మహిళా నిరసనకారుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత: సుప్రీంకోర్టు
- జంతర్ మంతర్ నిరసనలు
- మహిళల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విచారణ కమిటీకి సీజేఐ ఆదేశం

భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ

భవిష్యత్తులో పాప్‌కార్న్ అంటే గుర్తొచ్చేది ముసునూరే

- నూతన పాప్‌కార్న్ సీడ్‌ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- కాట్రేనిపాడులో గోర్మే పాప్ కార్నికా సంస్థ ఆధ్వర్యంలో మట్టుక్కజొన్న సీడ్ ఆవిష్కరణ
- గత 11 ఏళ్లలో పాప్‌కార్న్ మొక్కజొన్న ఉత్పత్తి వాటా 65 శాతానికి పెరగడం విశేషం
- ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి పాప్‌కార్న్‌ను ఎగుమతి చేసే బాధ్యతను తీసుకోవాలి
- "మన ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసే రోజు దగ్గర్లోనే ఉంది
- అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లే వస్తువు విలువ చాలా రెట్లు పెరుగుతుంది.



అమరావతి

భవిష్యత్తులో పాప్‌కార్న్ అంటే ముసునూరు గుర్తొస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏలూరు జిల్లా కాట్రేనిపాడులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కలసి నూతన పాప్‌కార్న్ సీడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేసే రోజు దగ్గర్లోనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ఉత్పత్తికి ఎన్నో రెట్లు విలువ పెరుగుతుందని పేర్కొన్నారు. అందుకే ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, స్వదేశీ విధానాలతో స్వయం సమృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లలో పాప్‌కార్న్ మొక్కజొన్న ఉత్పత్తి వాటా 65 శాతానికి పెరగడం విశేషమన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి పాప్‌కార్న్‌ను ఎగుమతి చేసే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. రవాణా సౌకర్యాలపై రైల్వే మంత్రితో మాట్లాడతానని ఉపరాష్ట్రపతి హామీ ఇచ్చారని తెలిపారు. ముసునూరు పాప్‌కార్న్‌తో పాటు అరకు కాఫీని దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా చేపట్టడం వల్లే తక్కువ కాలంలో ఈ విజయం సాధ్యమైందని సీఎం చెప్పారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 17,500 మంది రైతులు 40 వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్న సాగు చేస్తున్నారని వివరించారు. కేవలం 11 ఏళ్లలో 8 రాష్ట్రాలకు విస్తరించడం చిన్న - మిగతా 3లో

కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు

- ట్రంప్ సంచలన నిర్ణయం
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమలు
- కెనడా వల్లే తమకు వాణిజ్య లోటు వస్తోందన్న ట్రంప్
- అమెరికా నిర్ణయంపై ప్రతీకార చర్యలకు కెనడా సిద్ధం

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- పులివెందుల దాహార్తికి శాశ్వత పరిష్కారం: పవన్ కల్యాణ్
- జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పనులకు వేగం
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులకు తిరిగి ప్రాణం
- పులివెందులలో రికార్డు స్థాయిలో 96 శాతం పనులు పూర్తి



అమరావతి

దశాబ్దాలుగా నెలకొన్న తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా 'జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార' ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తోంది. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పనులను తిరిగి ప్రారంభించి రికార్డు వేగంతో పూర్తి చేస్తోంది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో ఏకంగా 96 శాతం పనులు పూర్తి చేసినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ఏడు మండలాల పరిధిలో సుమారు ఐదున్నర లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరి దాహార్తిని తీర్చే లక్ష్యంతో 'పులివెందుల మెగా వాటర్ గ్రిడ్' పథకానికి గతంలో రూపకల్పన చేశారు. కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కింద రూ. 480 కోట్ల అంచనా - మిగతా 3లో

స్థానిక పోరుకు రంగం సిద్ధం



- స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పేరుతో దుష్ప్రచారం
- ఇలాంటివి నమ్మొద్దు: ఎస్ఈసీ పునేఠా
- అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారు
- ఆ వార్తలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దు
- ప్రకటనలో తెలిపిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా

అమరావతి

రాష్ట్రంలో జరగనున్న గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న షెడ్యూల్ పూర్తిగా నకిలీదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్‌చంద్రపునేఠా స్పష్టం చేశారు. అధికారిక ప్రభుత్వ గుర్తులను సైతం దుర్వినియోగం చేస్తూ కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టిస్తున్నారని, ఆ వార్తలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఎన్నికల తేదీలు, షెడ్యూల్ నిజమేనా అంటూ వివరణ కోరుతూ కమిషన్ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఫోన్ కాల్స్ వస్తున్నాయని అనీల్‌చంద్రపునేఠా గుర్తు చేశారు. ప్రచారంలో ఉన్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని, ఎలాంటి ధ్రువీకరణ లేని ఇటువంటి వార్తలను ఇతరులకు ఫార్వార్డ్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సృష్టించి, ప్రజలను గందరగోళానికి గురి చేసే వారిపై సైబర్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఏ విధమైన అధికారిక - మిగతా 3లో

ఎల్‌నినో దృష్ట్యా కృష్ణా జలాలను తాగునీటికే వాడుకోవాలి

- సూత్రప్రాయంగా నిర్ణయించిన కేఆర్ఎంబీ
- హైదరాబాద్‌లో ముగిసిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం
- ఈ ఏడాది నీటి పంపకాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోని కమిటీ
- మళ్లీ సెప్టెంబర్ 4న భేటీ కావాలని కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ నిర్ణయం
- కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం నిర్ణయాలు

గాండ్లపెంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 163 పోలింగ్ బూత్ కు దిక్కు ఎవరు లేరంటూ ఆ బూతు పరిధిలోని ఓటర్ల ఆవేదన.....

గాండ్లపెంట .... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సచివాలయం ఎదుట బైఠాయించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియ వేగవంతంగా నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలన్న నిబంధనతో పనిచేస్తున్న గాండ్లపెంట పరిధిలోని 163 పోలింగ్ బూతుకు దిక్కెవరు లేకపోవడంతో ఆ బూతు పరిధిలో ఓటర్లుగా ఉన్న 940 మంది తమకు ఓటు ఉందా.. లేదా అని చెప్పే దిక్కు ఎవరూ లేకపోవడంతో ఆందోళన చెందుతున్న పట్టించుకునేవాడు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్లు వైసీపీ నాయకులు గంటపాటు సచివాలయం ఎదుట బైఠాయించి ఆందోళన వ్యక్తం చేయగా అక్కడికి చేరుకున్న తహసిల్దార్ సమస్య విని ఇప్పటివరకు విధులు నిర్వహించిన బిఎల్ఓ అందుబాటులో లేకపోవడంతో.

ఇతరులకు బిఎల్ఓ గా విధులు నిర్వహించాలని ఆదేశించిన ఎవరు ముందుకు రాకపోవడంతో తహసిల్దార్ స్వయంగా సచివాలయంలో కూర్చొని 163 బూతు పరిధిలోని ఓటర్ల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమయం మూడు రోజులే ఉందని పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లందరికి సమస్యలు ఉంటే సత్వరం నోటీసులు జారీ చేసి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి సర్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని. తహసిల్దార్ ఎరుట ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, రాష్ట్ర బీసీ మాజీ డైరెక్టర్ జక్కల లక్ష్మి నరసింహ గౌడ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఎస్పీ హైదర్ వలీ, జిల్లా మైనార్టీ కార్యదర్శి అజీమ్, గ్రామ అధ్యక్షులు భోగాది రెడ్డి, అజంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో అధికారుల అత్యుత్సాహం!

కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగానే భూమిలో జేసీబీతో విధ్వంసం.. కంచె ఏర్పాటు

ఆక్రమణదారులకు ఎమ్మార్వో అండదండలు - బాధితురాలి ఆరోపణ

పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు బాధితులు ఫిర్యాదు - న్యాయం చేయాలని వినతి

పుట్టపర్తి, : భూ వివాదానికి సంబంధించి కోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నా రెవెన్యూ, పోలీసు అధికారులు అత్యుత్సాహం చూపుతూ తమకు అన్యాయం చేస్తున్నారని సోమందేపల్లి మండలానికి చెందిన యూ.డి.హుస్సేన్ బీ, భర్త యూ.డి.కుళ్లాయప్ప ఆరోపించారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తిలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో బాధితులు జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా... సోమందేపల్లి గ్రామం సర్వే నంబర్ 145లో 2 ఎకరాల భూమిలో ఇల్లు నిర్మించుకుని పంటలు సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని పేర్కొన్నట్లు సమాచారం. సదరు భూమికి సంబంధించి పెనుకొండ కోర్టులో ఎా.ఎా.చీశీ.287/2025 కేసు, హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ నెల 14వ తేదీన కొందరు వ్యక్తులు జేసీబీతో తమ పొలంలోకి దౌర్జన్యంగా చొరబడి 6 మామిడి చెట్లను వేర్లతో సహా పీకివేసి, 40 సెంట్ల భూమిని ఆక్రమించి కంచె వేశారని ఆరోపించారు. అడ్డుకోబోతే పక్కనే ఉన్న హంద్రీనీవా కాలువలో పూడ్చేస్తామంటూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తమ భూమికి సంబంధించి ఓ రిటైర్డ్ తహసిల్దార్ సహకారంతో నకిలీ పొజిషన్ సర్టిఫికెట్లు సృష్టించారని, ఇందుకు ప్రస్తుత సోమందేపల్లి ఎమ్మార్వో అండగా నిలుస్తున్నారని, ఆయన సపోర్టుతోనే కోర్టు ఆర్డర్ ను లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో ఆరోపించినట్లు సమాచారం. కోర్టులో కేసు నడుస్తుండగా రెవెన్యూ, పోలీసు అధికారులు ఇలా అత్యుత్సాహం చూపడం పట్ల ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై 17వ తేదీన సోమందేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అందువల్ల న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కోర్టు పరిష్కారం అయ్యే వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

అంగనవాడి, జండర్ రిసోర్స్ సెంటర్ భవనాల ఏర్పాటుకు భూమి పూజ

అమరాపురం మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో 9 లక్షలతో అంగన్వాడి భవనం, ఆరు లక్షలతో జెండర్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటుకు గాను భూమి పూజ కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వాములు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ వెంకటేష్, ఐసిడిఎస్ సిడిపిఓ రహమతీయతో పాటు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. నూతన భవనాల భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం జేడీ వానలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు కూటమి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వక్కలిగకార్పోరేషన్ చైర్మన్ వీఎం పాండురంగప్ప,త హసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు, ఈ ఓ ఆర్ డి ప్రసాద్,టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్, కోకన్వీనర్ మంజు నాథ్, జడ్పిటిసి పిఆర్ మూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు స్టుడియో హనుమంతు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చన్నప్ప, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కే. ఎస్. సురేష్, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ డీలర్ శ్రీనివాస్, భూత్ ఇంచార్జ్ శాంత వీరప్ప, యూనిట్ ఇంచార్జ్ రామన్న, మాజీ కన్వీనర్ చెన్నబసప్ప, యువ నాయకుడు వివేక్ ,మాజీ డీలర్ నాగరాజు,శ్రీనివాస్,చెరువు సంఘం అధ్యక్షులు ఈశ్వరప్ప, శివరామప్ప, సీనియర్ నాయకులు బసవరాజు, గురుదేవప్ప, డీలర్ వీరభద్రప్ప, బి శివప్ప, మణి మల్లేశప్ప, కనకనపల్లి రామకృష్ణ, యంజారప్ప,జయరామప్ప, సుబ్బారావు, హిమంత రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్ రఘు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగనవాడి, జండర్ రిసోర్స్ సెంటర్ భవనాల ఏర్పాటుకు భూమి పూజ

అమరాపురం : మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో 9 లక్షలతో అంగన్వాడి భవనం, ఆరు లక్షలతో జెండర్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటుకు గాను భూమి పూజ కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వాములు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ వెంకటేష్, ఐసిడిఎస్ సిడిపిఓ రహమతీయతో పాటు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. నూతన భవనాల భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం జేడీ వానలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు కూటమి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వక్కలిగకార్పోరేషన్ చైర్మన్ వీఎం పాండురంగప్ప,త హసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు, ఈ ఓ ఆర్ డి ప్రసాద్,టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్, కోకన్వీనర్ మంజు నాథ్, జడ్పిటిసి పిఆర్ మూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు స్టుడియో హనుమంతు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చన్నప్ప, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కే. ఎస్. సురేష్, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ డీలర్ శ్రీనివాస్, భూత్ ఇంచార్జ్ శాంత వీరప్ప, యూనిట్ ఇంచార్జ్ రామన్న, మాజీ కన్వీనర్ చెన్నబసప్ప, యువ నాయకుడు వివేక్ ,మాజీ డీలర్ నాగరాజు,శ్రీనివాస్,చెరువు సంఘం అధ్యక్షులు ఈశ్వరప్ప, శివరామప్ప, సీనియర్ నాయకులు బసవరాజు, గురుదేవప్ప, డీలర్ వీరభద్రప్ప, బి శివప్ప, మణి మల్లేశప్ప, కనకనపల్లి రామకృష్ణ, యంజారప్ప,జయరామప్ప, సుబ్బారావు, హిమంత రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్ రఘు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం......

గాండ్లపెంట మండలంలోని సోమయాజులపల్లి గ్రామంలో నూతనంగా చేపడుతున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తన వంతుగా సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.1.50 లక్షల నగదును విరాళంగా అందజేశారు. అనంతరం గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పిడుగు రాము, రమణారెడ్డి, రవి, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రీత్ అనలైజర్ ను విరాళం అందించిన మండల క్లస్టర్ కో కన్వీనర్ మిత్ర బృందం

అమరాపురం మండల పరిధిలోని కనకనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ క్లస్టర్ కో కన్వీనర్ మంజునాథ్ మరియు అతని మిత్ర బృందం కలిసి దాదాపు 40 వేల రూపాయలు విలువ గల బ్రీత్ అనాలైజర్ను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో అమరాపురం ఎస్సైచలిభాషకు విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల చేతుల మీదుగా దాదాపు 40 వేల రూపాయలు విలువగల బ్రీత్ అనలైజర్ను అమరాపురం పోలీస్ స్టేషన్కు అందజేశారు. ఈ మిషన్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ కింద వచ్చే వాహనదారులను పరీక్షలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు మంజునాథ్ ను మరియు మిత్ర బృందాన్ని అభినందించారు.

నూతన అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర పట్టణములోని నూతన అగ్నిమాపక వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక విపత్తు స్పందన శాఖను దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని లక్ష్యంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్నిమాపక శాఖ వాహనాలను కొనుగోలు చేశారు. పట్టణంలో సోమవారం పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో నూతన అగ్నిమాపక వాహనాన్ని సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల మాట్లాడుతూ :- మడకశిర నియోజకవర్గ ఐదు మండలాల ప్రజల భద్రతకు అగ్నిమాపక సేవలు కీలకమని, అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అగ్నిమాపక శాఖ వాహనాన్ని డ్రైవింగ్ చేసి వాహనంలో కొత్తగా ఉన్నటువంటి న్యూ వర్షన్ విషయాలను తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర.పట్టణ కన్వీనర్ నాగరాజు, మండల కన్వీనర్లు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ బేగార్లపల్లి రవి.మాజీ కౌన్సిలర్లు ఉమాశంకర్, బలరాం, మేఘన రమేష్, వెంకట లక్ష్మమ్మ, తలమర్ల సుబ్బారాయుడు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు. భూత్ ఇన్చార్జి బుల్లెట్ శంకర్. డీలర్లు.అగ్నిమాపక శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో గుర్తింపు లేని లక్ష్యం జూనియర్ కళాశాలపై తనిఖీ

...షోకాజ్ నోటీసు జారీ చేసిన డిఐఈఓ చెన్నకేశవులు.

గోరంట్ల .గోరంట్లలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుస్తున్న "లక్ష్యం జూనియర్ కళాశాల"ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెన్నకేశవప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కళాశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 90 మంది విద్యార్థులను చేర్చుకున్నట్లు సమాచారం. కొంతమంది విద్యార్థుల పేర్లను హిందూపురం, మరికొంతమంది పేర్లను ధర్మవరంలోని ప్రైవేట్ కళాశాలల్లో నమోదు చేయించి, గోరంట్లలో అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు అందడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఐఈఓ చెన్నకేశవప్రసాద్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. తనిఖీల్లో ఈ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టంగా నిర్ధారించారు.అనుమతి లేని ఈ కళాశాలను ఎందుకు సీజ్ చేయకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ కళాశాల ప్రిన్సిపాల్కు షోకాజ్ నోటీసు అందజేశారు.

ఏపీలో ఫ్రెండ్లీ పోటీ తప్పదా

విజయవాడ: రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా?రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా ఉన్న స్థానిక వర్గ పోరాటాలు, వ్యక్తిగత పట్టు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నాయకుడూ తన సొంత ఉనికిని కాపాడుకోవాలని భావించడం వల్ల పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలకు లోబడి సీట్లను త్యాగం చేయడం క్షేత్రస్థాయి కేడర్‌కు కష్టతరంగా మారుతోంది.గ్రామ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న స్థానిక ఆధిపత్య పోరాటాలు కూటమి ఐక్యతకు ప్రధాన పరీక్షగా మారాయి. ఒకే పంచాయతీ లేదా వార్డులో టీడీపీ, జనసేన పార్టీల నుంచి బలమైన నాయకులు ఉండటం వల్ల, ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గంలో తీవ్ర అసంతృప్తి చెలరేగే అవకాశం ఉంది. గ్రామాల్లో తమ ఉనికి కోల్పోతే భవిష్యత్ రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠానం ఒత్తిడి తెచ్చినా స్థానికంగా సర్దుబాటు కావడం అసాధ్యమని భావించే ప్రాంతాల్లో స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అధికారికంగా ఒకే అభ్యర్థిని బలవంతంగా రుద్దడం కంటే స్నేహపూర్వక పోటీలు ఖాయంగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ చిహ్నాల ప్రాతిపదికన జరగకపోవడం కూడా క్షేత్రస్థాయి నాయకులకు తమ వ్యక్తిగత బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రెండు కూటమి పార్టీల నేతలు బరిలో ఉన్నప్పటికీ, ప్రచారంలో హద్దులు దాటకుండా విపక్ష వైఎస్సార్‌సీపీకి మైలేజ్ రాకుండా చూసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.కూటమి అధిష్ఠానానికి స్థానిక సమన్వయం అతిపెద్ద పరీక్షగా నిలవనుంది. సమన్వయ కమిటీల ద్వారా సర్దుబాటు ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయడం, నామినేటెడ్ లేదా ఇతర స్థానిక పదవుల హామీలతో అసంతృప్త నేతలను బుజ్జగించడంపై నాయకత్వం దృష్టి సారించింది. కింది స్థాయిలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను ప్రభావితం చేస్తుందనే భావనతో, ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి సర్దుబాటు చేసే ప్రయత్నాలు గట్టిగా చేయాల్సి ఉంది.

స్థానిక పోరుకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి



సమాచారమైనా కమిషన్ నేరుగా పత్రికా ప్రకటన లేదా మీడియా సమావేశం ద్వారా మాత్రమే ప్రజల దృష్టికి తీసుకువస్తుందని పునేఠా స్పష్టం చేశారు. అనధికారిక వనరులు, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే సమాచారాన్ని అధికారికమైనదిగా పరిగణించరాదని కోరారు. తదుపరి అధికారిక ప్రకటన వెలువడే వరకు ప్రజలు ప్రజాప్రతినిధులు ధ్రువీకరించిన అధికారిక సమాచారంపైనే ఆధారపడాలని సూచించారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు స్పష్టం చేశాయి. ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు రెండు శాఖలు వేర్వేరుగా నివేదికలు సమర్పించాయి.

డివిజన్లు, వార్డుల పునర్విభజనపై కోర్టులో ఉన్న కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పష్టం చేసింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన 20 రోజుల్లోనే వంద చోట్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.

తాగునీటి సమస్య పరిష్కారం

సోమందేపల్లి ఆగస్టు 24 తెలుగు స్వరం. మండలంలోని తుంగోడు పంచాయతీ కూగటి మానుపల్లి గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కరించినట్లు ఉండడంతో గ్రామస్థులు మంత్రి సవితమ్మ కు విన్నవించుకోగా ప్రజలకు సమస్య పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన టీడీపీ నాయకులు అనిల్, రామిరెడ్డి తెలిపారు. సోమవారం మంత్రి ఆదేశాలతో నూతన బోర్ వేయించారు. తమ గ్రామానికి నీటి సమస్య తీర్చినందుకు మంత్రి సవితమ్మ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో క్రిష్ణరెడ్డి, లక్ష్మీనారాయణ, జాగామప్ప, వెంకటశివారెడ్డి, తిప్పన్న, నరసింహాప్ప తదితరులు పాల్గొన్నారు.

పార్థునికి ఘనస్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు.

-- బీజేపీ సిద్ధాంతాలు క్రమశిక్షణ కలిగిన పార్టీ.
-- త్వరలో వంద కుటుంబాలు బీజేపీ లోకి చేరిక.
-- పార్టీ బలోపేతానికి కృషి
-- యువనాయకుడు పార్థసారథి రెడ్డి

సోమందేపల్లి ఆగస్టు 24 తెలుగు స్వరం మండల కేంద్రంలోని నల్గొంద్రాయనపల్లి క్రాస్ వద్ద బీజేపీ, జనసేన పార్టీ శ్రేణులు బీజేపీ యువనాయకుడు పార్థసారథి రెడ్డి ని ఘనస్వాగతం పలికారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరిన సందర్భంగా సోమవారం పార్థసారథి రెడ్డి ఇంటి వద్ద పెద్ద ఎత్తున చేరుకొని బాణసంచా పేల్చి భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్థసారథి రెడ్డికి శాలువాలు పూలమాలతో సత్కరించారు. తిరుమల పాదయాత్ర బృందం మన గుడి మన ఊరి పాదయాత్ర బృందం వారు ఆశీస్సులు అందించి రాజకీయంగా మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా పార్థసారధి రెడ్డికి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పార్థసారధి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాకు బిజెపి అంటే చాలా ఇష్టమని నా సిద్ధాంతాలన్నీ బిజెపి పార్టీలో చూశానని అందుకోసమే బిజెపి పార్టీలో చేరానని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంతో కలిసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయి నుంచే బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. త్వరలో మండల వ్యాప్తంగా బీజేపీ లోకి వంద కుటుంబాలు చేరికపై దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంజునాథ్, సుస్మిత రాయల్ , గంగాధర్ రాయల్ ,పూజారి గిరీష్, బత్తుల బాలాజీ, కె. అంజనప్ప యు.అంజనప్ప, బండారు నాగప్ప, దాసరి శ్రీనివాసులు, పూజారి సురేష్, తల్లం సతీష్, అంగజాల సజ్జప్ప, వీరేష్,మణుతూరి ఆదిమూర్తి, ఉప్పర రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో వైసిపి వారసులు..

గుంటూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. అక్కడ పార్టీ పరిస్థితి మెరుగుపడిందా? పర్వాలేదు. లేకుంటే పార్టీని వదిలి సేఫ్ జోన్ లో తమ వారసులను నిలపాలన్న ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తోంది. 2029 ఎన్నికలు దాటితే చాలామంది ఏడుపదుల వయసు దాటుతారు. అప్పటికి తమ వారసుల రాజకీయ భవిష్యత్తు సెట్ అవుతుందా? లేదా? అనే అనుమానంతో ఉన్నారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలుగా ధర్మాన బ్రదర్స్, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారాం లాంటి నేతలు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లోనే తమ పిల్లలకు టికెట్లు ఇవ్వాలని ధర్మాన బ్రదర్స్ కోరారు. కానీ అందుకు జగన్ అంగీకరించలేదు. అయితే ఇప్పుడు 2029 ఎన్నికల వరకు వేచి చూసే కంటే.. స్థానిక ఎన్నికల్లోనే తమ పిల్లలను బరిలో దించాలని ధర్మాన బ్రదర్స్ చూస్తున్నట్లు తెలుస్తోంది. ధర్మాన కృష్ణ దాస్ కుమారుడిని జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. ధర్మాన ప్రసాదరావు కుమారుడ్ని శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ గాను రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అక్కడ వచ్చే ఓట్ల ప్రభావం, ఫలితాలను అంచనా వేసుకుని 2029 ఎన్నికల నాటికి ఏదో ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలన్నది ధర్మాన బ్రదర్స్ ఆలోచనగా తెలుస్తోంది.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడిగా ఉన్నారు బొత్స సత్యనారాయణ. ప్రస్తుతం ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయినా సరే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దానికి కారణం వారసులను రాజకీయంగా సెట్ చేయడమే. కుమార్తెతో పాటు కుమారుడు ఇద్దరూ వైద్యులే. కానీ ఇంతవరకు వారు పొలిటికల్ గా సెట్ కాలేదు. అందుకే తన కుమార్తె డాక్టర్ అనూషను జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. కుమారుడు సందీప్ ను చీపురుపల్లి ఎమ్మెల్యే గారు చూడాలనుకుంటున్నారు బొత్స. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో తన కుమార్తె పేరును జిల్లా పరిషత్ చైర్పర్సన్ పదవి కోసం జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. మరోవైపు తాను ఎంపీగా పోటీ చేయాలనుకుంటే తన కుమారుడికి జిల్లా పరిషత్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు తమ్మినేని. అయితే ఈ సీనియర్లంతా అంతిమంగా ఒకటే ఆలోచన చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఓట్లు, గ్రాఫ్ పెరిగితే పరవాలేదు.. లేకుంటే మాత్రం పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోవడమనే నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

టూ, త్రీ సిటీస్‌లో హోమ్ స్టేలు

విజయవాడ : ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచన చేస్తోంది. పట్టణాల్లో హోమ్ స్టేలను తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ హోం స్టేలను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు నిర్ణయించింది. ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పట్టణాల్లో హోం స్టేలను గుర్తించే పనిలో ఉన్నారు అధికారులు. ఎవరికైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా పట్టణాలకు పనులపై వచ్చేవారు ఉంటారు. నగరాలకు సంబంధించి సందర్శనకు, ఆలయాలకు, పర్యటనల కోసం వస్తుంటారు. అటువంటి వారికి తక్కువ ఖర్చుతో వసతితో పాటు భోజనం అందించేలా ఈ హోమ్ స్టేలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధపడుతోంది ఏపీ ప్రభుత్వం. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచేలా ఏర్పాట్లు చేస్తోంది.విశాఖ నగరాన్ని తీసుకుందాం. ఇక్కడకు చాలామంది పర్యాటకులు వస్తుంటారు. వారికి సరైన వసతి ఎక్కడ దొరుకుతుందో తెలియదు. అందుకే అధిక ధర వెచ్చించి హోటల్ గదుల్లో దిగుతుంటారు. అటువంటి వారికి ఇబ్బంది లేకుండా ఈ హోం స్టేలను అందుబాటులోకి తెస్తే బాగుంటుంది అనేది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం. మరోవైపు సంక్రాంతి సంబరాల సమయంలోనూ వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి గోదావరి జిల్లాలకు వస్తుంటారు. అక్కడే ఉండి సంక్రాంతి వేడుకలను తిలకిస్తుంటారు. అయితే బంధుమిత్రులు ఉన్నవారు పర్వాలేదు కానీ.. లేని వారికి మాత్రం ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అటువంటి సమయంలో ఈ హోం స్టేలు అనేవి ఎంతగానో దోహదపడతాయి. సాధారణంగా ప్రముఖ ఆలయాలు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. వాటిని సందర్శించే సమయంలో సైతం వసతి సమస్య ఏర్పడుతుంది. అటువంటి వారికి సైతం హోమ్ స్టేలు ఎంతగానో ఉపయోగపడతాయి.తక్కువ ధరకు పర్యాటకులకు వసతి కల్పించడంతో పాటు.. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలి అనేది ఈ హోం స్టేల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పట్టణ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో పట్టణాల్లో హోం స్టేలు సిద్ధం చేసేలా కసరత్తు జరుగుతోంది. అయితే స్థానికంగా ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు వారికి వివరించేలా బాధ్యతను కూడా అప్పగిస్తారు. ఎక్కడో అద్దెకు ఉన్నాం అన్న భావన లేకుండా.. అతిధులు మాదిరిగా ఆతిథ్యం పొందే వీలుగా ఈ హోం స్టేలు ఏర్పాటు చేయనున్నారు. ఎవరైనా ఆసక్తి ఉండి దరఖాస్తు చేసుకుంటే ముందుగా ఆ ఇళ్లను అధికారులు పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న వారి సత్ప్రవర్తన కూడా పరిశీలించనున్నారు. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు కూడా ఉండకూడదు. అలాగే అతిధులకు సదుపాయాలు, గౌరవంగా వ్యవహరించడం వంటి అంశాలపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వనున్నారు హోమ్ స్టేకు కనీసం ఒక బెడ్ రూమ్ రెండు పడకలతో.. గరిష్టంగా ఆరుగదులు 12 బెడ్లతో ఉండాలి. సదరు ఇంటి యజమాని తన కుటుంబంతో అదే ప్రాంతంలో నివాసం ఉండాలి. ఒకవేళ అనుబంధంగా ఉండే బెడ్, బ్రేక్ ఫాస్ట్ కోసం యజమాని, ప్రమోటర్ అదే ప్రాంతంలో నివా నివాసం ఉండాల్సిన అవసరం లేదు. అటువంటి వారు అతిధులకు అవసరం అయినా సేవలు అందించేందుకు ఒక ప్రతినిధిని నియమించుకోవాల్సి ఉంటుంది. కాగా దాదాపు అన్ని ప్రముఖ పట్టణాల్లో మెప్మా అధికారులు అప్పుడే కసరత్తు ప్రారంభించారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

వ్యయంతో పనులు ప్రారంభించింది. కేంద్రం నిధులు సమృద్ధిగా మంజూరు చేసినా, గత ప్రభుత్వ హయాంలో పనులు మాత్రం ముందుకు సాగలేదు. ఈ ప్రాజెక్టు పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించారు. కేవలం అరకొరగా పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి చేయలేదు. పైగా, జరిగిన ఆ కాస్త పనుల్లోనూ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే విమర్శలు ఉన్నాయి.

మరో నాలుగేళ్ల పొడిగింపు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాన్ని ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అయితే అప్పటికే జల్ జీవన్ మిషన్ గడువు ముగిసిపోయింది. దీనివల్ల కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో వెంటనే రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్, కేంద్రంతో సంప్రదింపులు జరిపారు. ఆయన చేసిన ప్రత్యేక ప్రయత్నాలతో జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపింది. దీంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకానికి మళ్లీ ఊపిరి పోసినట్లయింది.

96 శాతం పనులు పూర్తి

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు పవన్ కల్యాణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గాడి తప్పిన పనులను దారిలోకి తెచ్చి, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించారు. ఆయన నిబద్ధత ఫలితంగా ప్రాజెక్టులో రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఒక్క పులివెందుల తాగునీటి పథకానికే దాదాపు రూ. 280 కోట్లు కేటాయించి పనుల్లో వేగం పెంచారు. ప్రస్తుతం పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఈ పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందుతోంది. అటు లింగాల మండలం పరిధిలోని 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలోనే తాగునీరు అందనుంది.

తుది దశకు చేరిన నిర్మాణాలు

ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. 65 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల నీటి శుద్ధి ప్లాంట్లు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణానికి గాను ఏకంగా 1,106 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణాలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రజలకు ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందించేందుకు, రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని స్పష్టం చేసింది. ఈ దిశగా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు ఈ మెగా వాటర్ గ్రిడ్ పనులను శరవేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

ఎల్‌నినో దృష్ట్యా కృష్ణా జలాలను తాగునీటికే వాడుకోవాలి

హైదరాబాద్ జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. భేటీకి తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు, ఏపీ తరపున ఈఎన్సీ నరసింహమూర్తి హాజరయ్యారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి పంపిణీపై ఈ భేటీలో చర్చలు జరిపారు. రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకుగానూ నీటి విడుదలపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీని సమావేశ పర్చారు.

బెస్ట్ యూనివర్శిటీలో... అప్డేట్ టెక్నాలజీ డేటా సైన్స్ ప్రోగ్రాం.

గోరంట్ల ఇండో-యూరో సింక్రొనైజేషన్ భాగస్వామ్య సంస్థగా, రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ పెర్ఫార్మెన్స్ ప్రోగ్రామ్ కింద, ఏపీ ఎం ఎస్ ఎం ఈ సహకారంతో బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ డేటా సైన్స్ మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంపై మూడు వారాల హ్యాండ్స్-ఆన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది.డేటా సైన్స్, వ్యవస్థాపకత, ఆవిష్కరణ మరియు వర్ధమాన సాంకేతికతలలో విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం మరియు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించే లక్ష్యంతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మూడు వారాల హ్యాండ్స్-ఆన్ సెషన్‌లు, పాల్గొనేవారికి అనుభవపూర్వక అభ్యాసం మరియు ఆచరణాత్మక అనుభవాన్ని అందించేలా రూపొందించబడ్డాయి, ఇవి వారి ఉపాధి మరియు వ్యవస్థాపక సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. నాగజ్యోతి మాట్లాడుతూ, పరిశ్రమ మరియు వ్యవస్థాపకత యొక్క మారుతున్న అవసరాలను తీర్చడానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో నైపుణ్య ఆధారిత విద్య మరియు ఆచరణాత్మక శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పరిశ్రమ మరియు సంస్థాగత సహకారాల ద్వారా అందించబడిన అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యాభ్యాసం, పరిశ్రమ అవసరాలు మరియు వ్యవస్థాపకత అభివృద్ధి మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడంలో ఇటువంటి సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను రిజిస్ట్రార్ డాక్టర్ ఇమ్మాన్యుయేల్ హైలైట్ చేశారు.స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ) డీన్, డాక్టర్ ఎం. ముని బాబు, విద్యార్థుల సాంకేతిక సామర్థ్యాలను మరియు వృత్తిపరమైన విశ్వాసాన్ని పెంపొందించడంలో హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్ మరియు నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.డేటా సైన్స్ ట్రైనర్ శ్రీ టి. శ్రీ వెంకట్, శిక్షణా కార్యక్రమం యొక్క లక్ష్యాలు మరియు పరిధిని పాల్గొనేవారికి పరిచయం చేసి, సెషన్‌ల సమయంలో అనుసరించబోయే ఆచరణాత్మక అభ్యాస విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమానికి సీట్ అధ్యాపక సభ్యులు, సిబ్బంది మరియు విద్యార్థులు హాజరయ్యారు, వీరంతా ప్రారంభోత్సవ సెషన్‌లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు డేటా సైన్స్‌లో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని అందించడంతో పాటు, వారిలో వ్యవస్థాపక ఆలోచనా విధానాన్ని మరియు ఆవిష్కరణలను పెంపొందిస్తుందని ఆశిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు మరియు భాగస్వామ్య సంస్థలతో అర్థవంతమైన సహకారాల ద్వారా పరిశ్రమల ఆధారిత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించాలనే బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది.ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని సాధ్యం చేయడంలో తమ మద్దతు మరియు సహకారం అందించినందుకు, ర్యాంప్ కార్యక్రమం కింద ఏపీ ఎంఎస్ఎంఈకి మరియు ఇండో-యూరో సింక్రొనైజేషన్‌కు బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ తన ప్రశంసలను తెలియజేసింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సి.ఏ కోర్స్ పై అవగాహన సదస్సు

ఘనంగా జరిగిన మెగా కెరియర్ కౌన్సిలింగ్ కార్యక్రమం

చైర్మన్ అరవింద్ రామ

ధర్మవరం : పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు పోలా ఫంక్షన్ హాల్ లో మెగా కెరియర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం.. సిఏ కోర్స్ లపై అవగాహన సదస్సును చైర్మన్ అరవింద్ రామ, కార్యదర్శి రశ్మి ఐనాపూర్, కోశాధికారి రాకేష్ గుప్తా, మరొక చైర్మన్ వినోద్, ఈసీ మెంబర్ అండ్ ఇమీడియట్ ఫాస్ట్ చైర్మన్ పని కుమార్ తో పాటు చార్టెడ్ అకౌంటెంట్స్ పోలా రామకృష్ణ, పోష లోకేష్ కుమార్, లక్ష్మి చెన్నకేశవ, ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఈ అవగాహన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశమును ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ కూడా పాల్గొన్నారు. అనంతరం ప్రముఖులు, ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి 12 ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రైవేట్ పాఠశాలలు, ఆరు కళాశాలలకు చెందిన సుమారు 1,200 మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని మంచి స్ఫూర్తిని పొందడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులో సిఏ కోర్స్ యొక్క ప్రాముఖ్యత విద్యార్థులు తమ పదవ తరగతి ఇంటర్మీడియట్ తర్వాత ఈ కోర్సులు ఎందుకు ఎంచుకోవాలి అన్న విషయాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. పరీక్షా విధానం ఫీజుల వివరాలు స్కాలర్షిప్లు, భవిష్యత్తులో లభించే అద్భుతమైన ఉపాధి అవకాశాలు గూర్చి నిపుణులుగా సమగ్రంగా వివరించడం జరిగిందని తెలిపారు. దేశంలోనే అత్యున్నతమైన మరియు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ వృత్తి విద్య ద్వారా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును ఎలా తీర్చుకోవచ్చో అన్న వాటిపై కూడా పూర్తి వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో కోర్సు నిర్మాణం, ప్రవేశ మార్గాలు, అద్భుతమైన ఉపాధి అవకాశాలు, ఫీజులు, స్కాలర్షిప్లు, ఎర్న్ వైల్డ్ యు లెర్న్ అన్న వాటిపై వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి అనంతపురం బ్రాంచ్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేశ ఆర్థిక రక్షకులుగా ఎదగాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ కూడా పదేపదే కృతజ్ఞతలు తెలియజేశారు.

నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి.

ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపు.

రాయదుర్గం . విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం రాయదుర్గంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. లోకేష్ పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని కోరారు. కనేకల్లు క్రాస్ వద్ద సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 300 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్‌కు లోకేష్ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం నల్లంపల్లి వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మూడు గంటలపాటు సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం...నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టారని కాలవ తెలిపారు. గత డీఎస్సీలో అనంతపురం జిల్లాకు 748 మంది ఉపాధ్యాయులు కేటాయించగా, రాయదుర్గం నియోజకవర్గానికి 246 మంది వచ్చారని చెప్పారు. 21 పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు.జిల్లాలో నియమించనున్న 424 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లలో రాయదుర్గం నియోజకవర్గానికి 178 మంది కేటాయించనున్నట్లు తెలిపారు. 'మనబడి--మన భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 94 పాఠశాలల్లో రూ.92 కోట్లతో 120 అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పర్యటన ఇలా.. మంత్రి నారా లోకేష్ ఉదయం 8.30 గంటలకు బళ్లారి సమీపంలోని జిందాల్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రాయదుర్గం బయలుదేరుతారని కాలవ తెలిపారు. మార్గమధ్యంలో సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేసిన బ్లేడ్ స్టాక్ యార్డును సందర్శిస్తారని చెప్పారు. ఉదయం 10.45 గంటలకు రాయదుర్గం శివారులోని చంద్రబాబు నాయుడు పార్కు వద్దకు చేరుకుని, 11.50 గంటలకు కనేకల్లు క్రాస్‌కు చేరుకుంటారని తెలిపారు. అక్కడ పవన విద్యుత్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం నల్లంపల్లి వద్ద టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని వివరించారు.లోకేష్ పర్యటనను విజయవంతం చేసి రాయదుర్గం గడ్డపై టీడీపీ, ఎన్డీఏ కూటమి బలాన్ని చాటాలని కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు గుర్రప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

అస్సాం వరద బాధితులకు రూ, 50వేల నగదు సహాయం.

.... గోరంట్లలోని జమీయత్ ఉలమా టీం ఔదార్యం.

గోరంట్ల జమియత్ ఉలమా గోరంట్ల అధ్వర్యంలో పట్టణం లో సేకరించిన యాభై వేల రూపాయల విరాళం (50,000/-రూ,లు) అస్సాం వరద బాధితుల సహాయార్థం జమియత్ ఉలేమా ఆంధ్రప్రదేశ్ కార్యాలయం కర్నూలు, వెళ్ళి హజ్రత్ మౌలానా డా. ఖాజీ అబ్దుల్ మాజిద్ సాబ్ నిజామీ (జమియత్ ఉలమా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు) వారికి అందజేయడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమం లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు సేవ చేయడానికి జమియత్ ఉలమా ఏ హింద్ సంస్థ ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ఎప్పుడూ ఏదోఒక విధంగా అవసరం ఉన్నచోట సహాయసహకారాలు అందిస్తున్న జమియత్ ఉలమా ఏ హింద్ శాఖ గోరంట్ల పట్టణానికి గర్వకారణం అని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జమియత్ ఉలమా అధ్యక్షులు డా. ఖాజీ అబ్దుల్ మాజిద్ సాబ్ నిజామీ, రాష్ట్ర సంస్థ ట్రెజర్ ముఫ్తీ ఇస్మాయిల్ , శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా, గోరంట్ల జమియత్ ఉలమా శాఖ ఉపాధ్యక్షులు మౌలానా ముజీబ్, హాఫిజ్ జావీద్, సభ్యులు ముహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బడన్నపల్లి స్మశానవాటిక స్థలం గుర్తించి హద్దులు నిర్ణయించాలి

బిల్వంపల్లికి ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డికి గ్రామస్తుల మనవి

ధర్మవరం :మండల పరిధిలోని మల్కాపురం పంచాయతీలోని బడన్నపల్లి బడన్నపల్లిగ్రామంలో ఉన్న స్మశానవాటిక స్థలానికి సంబంధించి తక్షణమే పూర్తిస్థాయి సర్వే నిర్వహించి హద్దులు ని నిర్ణయించాలని మండల టీడీపీ నాయకులు ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం గ్రామస్తులు, టిడిపి నాయకులు మాట్లాడుతూ బడన్నపల్లి గ్రామంలోని స్మశానవాటిక స్థలం ప్రస్తుతం 'గ్రామ కంఠం' పరిధిలో ఉందని, ఈ స్థలాన్ని రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే చేయించి, గ్రామ కంఠం నుంచి బదిలీ చేసి స్పష్టమైన హద్దులు చూపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, నాయకులు గొట్లూరు శ్రీనివాసులు, మేకల రామాంజనేయులు, విజయ్ సారథిలతో పాటు బడన్నపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా బిల్వంపల్లి గ్రామానికి ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి అని,నేలకోట పంచాయతీకి సంబంధించిన సమస్యపై బిల్వంపల్లి గ్రామ ప్రజలు ఆర్డీవో రాంభూపాల్ రెడ్డికి మరొక వినతిపత్రం అందజేశారు. గతంలో నేలకోట, నేలకోట తండా, బిల్వంపల్లి గ్రామాలు కలిపి ఒకే పంచాయతీగా ఉండేవి. అయితే ఇటీవల నేలకోట తండాను ప్రత్యేక పంచాయతీగా విభజించిన దృష్ట్యా, బిల్వంపల్లి గ్రామస్తుల సౌకర్యార్థం ఆ గ్రామానికి ప్రత్యేక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీవోను కోరారు.బడన్నపల్లి స్మశానవాటిక హద్దుల గుర్తింపు , బిల్వంపల్లి పోలింగ్ బూత్ ఏర్పాటు విషయాలపై స్పందించిన ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ఆయా శాఖ అధికారులు తో మాట్లాడి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నకిలీ నోట్ల కేసులో మూడవ ముద్దాయి అరెస్ట్

మడకశిర ఆ నియోజకవర్గ పరిధిలోని అగళి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్.28/2026 కేసులో నకిలీ కరెన్సీ నోట్లకు సంబంధించిన కేసు దర్యాప్తులో లభించిన సమాచారం మేరకు ముద్దాయి ఇషాక్ ఖాన్ అలియాస్ ఖాన్ సాబ్, వయస్సు 62 సంవత్సరాలు, తండ్రి లేట్ సబ్ జన్ ఖాన్, గంగసంద్ర గ్రామం, గౌరీబిదనూరు తాలూకా, చిక్కబళ్లాపూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రంను మూడవ ముద్దాయిగా గుర్తించి సోమవారం 24.08.2026న కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరు లోని విశాల్ మార్ట్ వద్ద పెద్దమనుషుల సమక్షంలో అరెస్టు చేసి, అతని వద్ద నుండి 10 నకిలీ రూ.500/- కరెన్సీ నోట్లు (మొత్తం విలువ రూ.5,000/-) మరియు 23 అసలు రూ.100/- కరెన్సీ నోట్లు (మొత్తం విలువ రూ.2,300/-) స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పగిలి పోలీసులు తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881